## గ్రామపంచాయతీ కార్యాలయాన్ని సందర్శించిన - డీపీఓ




**వలిగొండ, జూన్ 27(తీన్మార్ న్యూస్):**

వలిగొండ మండలంలోని దాసిరెడ్డిగూడెం గ్రామ పంచాయతీ భవనాన్ని సోమవారం జిల్లా పంచాయతీ రాజ్ అధికారిని సునంద మండల ఎంపీడీఓ లెంకల గీతారెడ్డిలు ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా పంచాయతీ భవనం యందు నూతనంగా నిర్మించిన ప్రత్యేక గదులను పర్యవేక్షించారు. అనంతరం సర్పంచ్ కొమురెల్లి సరిత సంజీవరెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం గ్రామాల అభివృద్ధికి ఎనలేని కృషి చేస్తోందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రెడ్లరేపాక సింగిల్ విండో డైరెక్టర్ కొమురెల్లి సంజీవరెడ్డి, పోచంపల్లి ఎంపీఓ మజీద్, పంచాయతీ కార్యదర్శులు శ్రీనివాస్, స్నేహలత, వార్డు మెంబర్లు కునపూరి శ్రీశైలం, దంతూరి నరేష్ కుమార్, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## ఆల హటావో... దేవరకద్ర బచావో



- అత్యంత అసమర్థ అవినీతిపరుడు దేవరకద్ర ఎమ్మెల్యే
- సొంతంగా ఆస్తులు కోట్లు పెంచుకున్న ఎమ్మెల్యే
- నియోజకవర్గంలో డిగ్రీ కళాశాల 100 పడకల ఆసుపత్రి లేదు చేతకాని ఎమ్మెల్యే
- కొత్త మండలాల్లో జూనియర్ కళాశాల ఏర్పాటుకు నిర్లక్ష్యం
- దేవరకద్ర నియోజకవర్గ ప్రజలకు పిలుపు
- బీసీ పొలిటికల్ జెఎసి రాష్ట్ర చైర్మన్ రాచాల యుగంధర్ గౌడ్

**దేవరకద్ర ప్రతినిధి, జూన్ 26(తీన్మార్ న్యూస్):**

ఆల వెంకటేశ్వర్ రెడ్డి హటావో దేవరకద్ర బచావో అని దేవరకద్ర నియోజకవర్గ ప్రజలకు బీసీ పొలిటికల్ జెఎసి రాష్ట్ర చైర్మన్ రాచాల యుగంధర్ గౌడ్ పిలుపునిచ్చారు. సోమవారం వనపర్తి జిల్లా కొత్తకోట పట్టణ కేంద్రంలో మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా రాచాల మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడి తొమ్మిది సంవత్సరాలు పూర్తి అయితే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మాత్రం పది సంవత్సారాలు పూర్తయినట్లు ప్రజలను మభ్యపెట్టి ఏదో సాధించినట్లు దశాబ్ది ఉత్సవాలు నిర్వహించి ప్రజాధనం వృధా చేసారని విమర్శించారు. రాష్ట్రంలోనే అత్యంత అసమర్థ, అవినీతిపరుడు దేవరకద్ర ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర రెడ్డి అని, స్వంత ఆస్తులు కోట్లు పెంచుకోవటం తప్ప నియోకవర్గ ప్రజలకు చేసిందేమీ లేదన్నారు. దేవరకద్ర నియోజకవర్గంలో ఇప్పటివరకు ఒక్క డిగ్రీ కళాశాల,100 పడకల ఆసుపత్రి కూడా మంజూరు చేయించలేకపోవటం ఎమ్మెల్యే చేతకానితనానికి నిదర్శనమన్నారు. ఉచిత విద్య మరియు వైద్యం అందించాలని గతేడాది నియోజకవర్గంలో పాదయాత్ర చేయగా స్పందించిన కేటీఆర్ జూన్ 4, 2022న భూత్పూర్ లో ఏర్పాటు చేసినటువంటి బహిరంగ సభలో డిగ్రీ కళాశాల మరియు ఆసుపత్రి వెంటనే మంజూరు చేస్తామని హామీ ఇచ్చి ఏడాది దాటినా ఇంతవరకు అమలు కాలేదన్నారు. గడిచిన తొమ్మిదేళ్ళలో కానాయపల్లి శంకర సముద్రం భూ నిర్వాసితుల సమస్యలు గానీ, ఊక చెట్టు వాగుపై బ్రిడ్జి నిర్మాణం, రోడ్ల విస్తరణలు, మినీ స్టేడియం, కొత్త మండలాల్లో జూనియర్ కళాశాలల ఏర్పాటు వంటి తదితర సమస్యల పరిష్కారంలో నిర్లక్ష్యం వహించారని ఆరోపించారు. తొమ్మిది ఏళ్లుగా బిఆర్ఎస్ ఎమ్మెల్యేలు, లీడర్లు తప్ప ప్రజలు ఎవరు బాగుపడలేదని, కర్వెన ప్రాజెక్టు కాంట్రాక్టు, ఇసుక, మట్టిదందా, భూకబ్జాలు తప్ప నియోజకవర్గానికి చేసిందేమీలేదన్నారు. జర్నలిస్టులకు ఇచ్చిన హామీ ప్రకారం డబుల్ బెడ్రూం ఇండ్లు కట్టించి ఇవ్వాలని డిమాండ్ చేశారు. రెండు సార్లు గెలిచి అభివృద్ధి చేయనటువంటి ఎమ్మెల్యేని ఇంటికి సాగనంపాల్సిన సమయం ఆసన్నమైందని,ఎట్టి పరిస్థితుల్లోనూ వచ్చే ఎన్నికల్లో ఓడించి తీరతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బీసీ పొలిటికల్ జెఎసి నాయకులు అంజన్న యాదవ్, మహిందర్ నాయుడు, శేఖర్ గౌడ్, రవి తదతరులు పాల్గొన్నారు.

# వలిగొండ తహసీల్దార్ ఆఫీస్ ఎదుట ప్రజాసంఘాల ధర్నా

- ఇండ్లు,ఇండ్ల స్థలాలు లేని పేదలకు పంపిణీ చేయాలి
- ఇండ్ల నిర్మాణానికి కేంద్రం 10 లక్షలు, రాష్ట్రం 5లక్షలు ఇవ్వాలి




**వలిగొండ, జూన్ 27(తీన్మార్ న్యూస్):**

ఇండ్లు,ఇండ్ల స్థలాలు లేని పేదలందరికి ఇండ్లు, ఇండ్ల స్థలాలు మంజరి చేయాలని రేషన్ కార్డులు లేని వారికి రేషన్ కార్డుల మంజూరికై డిమాండ్ చేస్తూ ప్రజా సంఘాల పోరాట వేదిక ఆధ్వర్యంలో స్థానిక వలిగొండ తహసీల్దార్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి సిర్పంగి స్వామి, సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి తుర్కపల్లి సురేందర్, రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి కందడి సత్తిరెడ్డి లు మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వెంటనే ఇండ్లు ఇళ్ల స్థలాలు లేని పేదలందరికీ ఇండ్లు ఇండ్ల స్థలాలు మంజూరు చేయాలని, ప్రతి కుటుంబానికి 125 గజాల స్థలాన్ని ఇవ్వాలని, అదే విధంగా కేంద్ర ప్రభుత్వం 10 లక్షలు రాష్ట్ర ప్రభుత్వం ఐదు లక్షల రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఇండ్ల నిర్మాణం చేసుకున్న వారికి పట్టా సర్టిఫికెట్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం అధికారులకు వచ్చి 9 సంవత్సరాలు గడుస్తున్న నేటికీ రేషన్ కార్డులు ఇవ్వకపోవడంతో అనేకమంది లబ్ధిదారులు తీవ్రమైన ఇబ్బందులు పడుతున్నారని వెంటనే ప్రభుత్వం నూతన రేషన్ కార్డుల దరఖాస్తులకు అనుమతి ఇవ్వాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ స్థలాల్లో కబ్జాలో ఉన్న పేదలపై లబ్ధిదారులపై ప్రభుత్వం నిర్బంధాన్ని ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా మండల కేంద్రంతో పాటు మేజర్ గ్రామపంచాయతీలలో డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు నిర్మాణం చేసి ఇండ్లు లేని పేదలకు పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు కలుకూరి రామచందర్, రైతు సంఘం జిల్లా నాయకులు చీర్క శ్రీశైలం రెడ్డి, భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు రాధారపు మల్లేశం, గీత కార్మిక సంఘం జిల్లా నాయకులు గాజుల ఆంజనేయులు, చేనేత కార్మిక సంఘం జిల్లా నాయకులు గర్దాసు నరసింహ, డివైఎఫ్ఐ మండల కార్యదర్శి ధ్యాన బోయిన యాదగిరి, జిఎంపిఎస్ నాయకులు భీమనబోయిన జంగయ్య, వివిధ సంఘాల నాయకులు పలుసం లింగం, కందగట్ల సాయి రెడ్డి, బందారపు ధనంజయ, రేపాక ముత్యాలు, ఆరూరి నరసింహ, చేగురి నగేష్, కందుల శ్రీనివాస్, పోలేపాక జీడయ్య, గుమ్మడి యాదిరెడ్డి, ఉండాటి పాపయ్య, మొగిలిపాక జంగయ్య, తదితరులు పాల్గొన్నారు.

## ఎంపీడీవో కార్యాలయంలో స్వచ్ఛభారత్ గ్రామీణ్ పై శిక్షణ ఓరియంటేషన్ కార్యక్రమం





**వలిగొండ, జూన్ 27(తీన్మార్ న్యూస్):**

వలిగొండ ఎంపీడీవో కార్యాలయంలో స్వచ్ఛ భారత్ మిషన్ గ్రామీణ ఓరియంటేషన్ కార్యక్రమం ఎంపీపీ నూతి రమేష్ రాజ్ అధ్యక్షతన నిర్వహించారు. గ్రామాలలో ప్రతి ఒక్కరూ వ్యక్తిగత మరుగుదొడ్లు నిర్మించుకోవాలని అదేవిధంగా ప్లాస్టిక్ రహిత గ్రామాలుగా తీర్చిదిద్దుకోవాలని, వ్యక్తిగత మరుగుదొడ్లలో ఒక గుంత ఉన్నవాళ్లు రెండు గుంతలుగా మార్చుకొని తద్వారా వచ్చే వ్యర్థాలతో సేంద్రీయ ఎరువులు తయారు చేసుకోవాలని సూచించారు. అనంతరం ఏదుళ్ళగూడెం గ్రామపంచాయతీలో విలేజ్ శానిటేషన్ మ్యాప్ మరియు ప్లాస్టిక్ రహిత గ్రామ పంచాయతీ గా చేసుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఏదుళ్ళగూడెం సర్పంచ్ బొడపట్ల భారతమ్మ, మండల ప్రత్యేక అధికారి నారాయణరెడ్డి, డిపిఓ సునంద ఎంపీడీవోలు గీతారెడ్డి, బాల శంకర్, ఎంపిఓ లు అంజిరెడ్డి, మజీద్, ఏ ఈ సుగుణాకర్ రావు, ఏవో అంజనీ దేవి,ఎంఇఓ శ్రీధర్, ఏపీవో పరుశరాములు, ఏపీఎం జానీ, టెక్నికల్ అసిస్టెంట్లు, పంచాయతీ కార్యదర్శులు, ఫీల్డ్ అసిస్టెంట్లు, వివోఏలు పాల్గొన్నారు.

## మొదటి తారీకునే పెన్షన్ చెల్లించాలి





- ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం

**సూర్యాపేట టౌన్, జూన్ 26(తీన్మార్ న్యూస్):**

రాష్ట్ర ప్రభుత్వం పెన్షనర్లకు ప్రతి నెల మొదటి తేదీనే పెన్షన్ అందజేయాలని ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఆర్. సీతారామయ్య అన్నారు. సోమవారం జిల్లా కలెక్టరేట్ కార్యాలయం వద్ద నిరసన తెలిపారు. అనంతరం అదనపు జిల్లా కలెక్టర్ పాటిల్ హేమంత్ కేశవ్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పెండింగ్ లో ఉన్న రెండు డిఆర్ లను మంజూరు చేయాలని, కార్పొరేట్ హాస్పిటల్లో ఉచిత వైద్యం అందించాలని, రెండవ పిఆర్సి ని ప్రకటించాలని డిమాండ్ చేశారు. సమాజంలో రిటైర్ ఉద్యోగులు అనేక సమస్యలు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పెన్షనర్లకు సరైన సమయంలో పెన్షన్ రాకపోవడంతో కనీసం మెడిసిన్ తీసుకోవడానికి కూడా ఇబ్బంది పడుతున్నారని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి ప్రభుత్వ రిటైర్ ఉద్యోగుల సంఘ సమస్యలు పరిష్కరించకుంటే ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘ జిల్లా అసోసియేట్ అధ్యక్షులు రవీందర్ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి బి రాంబాబు, జిల్లా కోశాధికారి ఎస్కే హమీద్ ఖాన్, మండల అధ్యక్ష కార్యదర్శులు దండా శ్యాంసుందర్ రెడ్డి, సుధాగాని నాగేశ్వరరావు, నాయకులు సురేందర్ రెడ్డి, వెంకటేశ్వర్లు, కృపాకర్ రెడ్డి, గట్ల సోమయ్య, సదాశివరావు, రామ్రెడ్డి, వీరభద్రయ్య, వీరయ్య, లింగారెడ్డి, పాల్గొన్నారు.

## ప్రభుత్వ భూములను పేదలకు పంచాలి




**గుండాల, జూన్ 27(తీన్మార్ న్యూస్):**

గుండాల గ్రామ రెవెన్యూ శివారులోని సర్వే నెంబరు 168 లో గల 28 ఎకరాల సాగుకు అనువైన ప్రభుత్వ భూమిని అర్హులైన పేదలకు పంచాలని సిపిఎం గుండాల మండల కార్యదర్శి మద్దెపురం రాజు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రజా సంఘాల పోరాట వేదిక పిలుపుమేరకు సిపిఎం ఆధ్వర్యంలో భూమిలేని పేదలు ప్రభుత్వ భూములు తమకు పంచాలని డిమాండ్ చేస్తూ గుండాల మండల తహశీల్దార్ కార్యాలయం ముందు సోమవారం సుమారు గంట సేపు ధర్నా నిర్వహించారు. మద్దెపురం రాజు మాట్లాడుతూ పేదలకు భూములు పంచటానికి మనసు రాని రాష్ట్ర ప్రభుత్వం, మండల అధికార యంత్రాంగం భూస్వాములు రియల్ ఎస్టేట్ వ్యాపారులు అక్రమ కబ్జాలు క్రయవిక్రయాలకు పాల్పడుతుంటే చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారని విమర్శించారు. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ వెంటనే స్పందించి సాగుకు పనికి వచ్చే ప్రభుత్వ భూములను భూమిలేని అర్హులైన నిరుపేదలకు పంపిణీ చేయాలని, లేనియెడల ఎర్రజెండా నాయకత్వంలో తామే భూపంపిణీ చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో శేగంటి ఎల్లయ్య, కాసరబాద సత్తయ్య, ఇంద్రకంటి యాదగిరి, కుంచాల రాంరెడ్డి, భీష్మాచారి, తొట్ల రాజు, శోభ, సైదమ్మ, సుగుణ శంకరమ్మ, మంజుల, చైతన్య, పాండమ్మ, ఈశ్వరమ్మ, తదితరులు పాల్గొన్నారు.

## పెన్షనర్ల సమస్యలను పరిష్కరించాలి



**మఖ్తల్, జూన్ 26(తీన్మార్ న్యూస్):**

మక్తల్ పట్టణ కేంద్రంలో రిటైర్డ్ ఉద్యోగులు తమ సమస్యలను పరిష్కరించాలని తాసిల్దార్ కార్యాలయం ముందు నిరసన తెలిపి ఎమ్మార్వో వినతి పత్రాన్ని అందజేశారు. అనంతరం అధ్యక్షుడు బి గోపాలం మాట్లాడుతూ పెన్షనర్లు వివిధ ఆరోగ్య కారణాలతో ఆసుపత్రులలో లక్ష రూపాయల బిల్లులు చెల్లించాల్సి వస్తుందని తెలిపారు. పెండింగ్ లో ఉన్న డిఏ లను ప్రకటించాలని అన్నారు. పిఆర్సి సిఫారసులకు అనుగుణంగా తమ సమస్యలను పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి బి.భాస్కర్, ఉపాధ్యక్షులు సూర్య ప్రకాష్, కిష్టయ్య గౌడ్, సిద్ధి లింగయ్య, మల్లికార్జున్, తిప్పారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## రక్తదానం చేయడం సామాజిక బాధ్యత

- టీస్ ఆర్టీసీ రక్త దాన శిబిరం ఏర్పాటు

**భువనగిరి జిల్లా ప్రతినిధి, జూన్ 26(తీన్మార్ న్యూస్):**

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఆర్టీసీ ఆధ్వర్యంలో 101 బస్ స్టేషన్/ డిపోలలో మెగా రక్తదాన శిబిరాలు ఏర్పాటు చేశారు. అందులో భాగంగా, యాదగిరిగుట్ట డిపో నందు తేది:27.06.2023 మంగళవారం ఉదయం 09.00 గంటల నుండి సాయంత్రం 4.00 గంటల వరకు యాదాద్రి భువనగిరి జిల్లా మెగా రక్తదాన శిబిరం ను ఏర్పాటు చేశారు. కావున యాదగిరిగుట్ట పట్టణ, పరిసర ప్రాంతాల్లోని ప్రజలు, సామాజిక కార్యకర్తలు, ఉత్సాహవంతులైన అర్హత గల యువతీయువకులు, విద్యార్థులు మరియు డిపో ఉద్యోగులు అధిక సంఖ్యలో రక్తదాన శిబిరం లో పాల్గొని, శిబిరాన్ని విజయవంతం చేయాలని, యాదగిరిగుట్ట డిపో మేనేజర్ బి.శ్రీనివాస్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు.

## పశువుల దొడ్డి దగ్గర్లో కాపలా ఉండండి

- రామన్నపేట మండలం గ్రామ ప్రజలకు విజ్ఞప్తి చేసిన ఎస్ఐ
- పశువుల దొంగతనాలు జరగకుండా చూడండి



**రామన్నపేట, జూన్ 26(తీన్మార్ న్యూస్):**

పశువుల దొడ్డిల దగ్గర కాపలా ఉండాలని మండలంలోని వివిధ గ్రామాల ప్రజలకు రామన్నపేట ఎస్ఐ లక్ష్మయ్య విజ్ఞప్తి చేశారు. గ్రామాలలో పశువుల దొంగతనం జరగకుండా చూసుకోవాలని, బక్రీద్ పండుగ సంధర్భంగా మండల ప్రజలందరూ తమ యొక్క మేకలు, గొర్ల దొడ్డిలలో పగటి సమయంలో అందుబాటులో ఉంటూ అదేవిధంగా రాత్రి సమయాల్లో కూడా దొడ్డి దగ్గర కాపలా వుండి ఎలాంటి దొంగతనలు జరుగకుండా జాగ్రత్త పడాలని, ఎవరైనా అపరిచిత వ్యక్తులు, అనుమానిత వాహనాలు, నెంబర్ ప్లేట్ లేని వాహనాలు కనిపిచినట్లైతే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని ఎస్ఐ సూచించారు.

## బుల్లెట్ మాధురి చంద్ర ఆధ్వర్యంలో ఇంటింటికి బిజెపి




**రాజాపేట, జూన్ 26(తీన్మార్ న్యూస్) :**


ఇంటింటికి బిజెపి కార్యక్రమంలో భాగంగా బీజేపీ మహిళా మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి బుల్లెట్ మాధురి చంద్ర చల్లూరు గ్రామంలో గడపగడపకి నరేంద్ర మోడీ పథకాలని వివరిస్తూ ప్రజల ఉద్దేశాన్ని తెలుసుకుంటూ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. అయితే ఈ కార్యక్రమంలో నీతో పాటు మేము సైతం అంటూ తన కోసం వారి సమయాన్ని పూర్తిగా కేటాయించి తనకి సపోర్ట్ గా నిలబడి దేశం మరియు ధర్మం కోసం పనిచేసే పార్టీ బీజేపీ అని, అలాంటి పార్టీ లో ఒక్క రోజైనా పనిచేస్తాం అంటూ ప్రచారంలో పాల్గొన్న తన పదవ తరగతి స్నేహితురాల్లు లక్ష్మి, స్వాతి, నాగలక్ష్మి కి ప్రత్యేక ధన్యవాదములు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి మాధవి, ప్రవలిక తదితరులు పాల్గొన్నారు. ఇంటింటికి కరపత్రాల పంపిణీ చేశారు.

# ఇదేం బాదుడు బాబోయ్.. కరెంట్ బిల్లులు









- ఇస్రంపల్లిలో షాక్ కొడుతోన్న కరెంట్ బిల్లులు
- కరెంట్ బాదుడు దెబ్బకి సామాన్యుడు లబోదిబోమంటు విలవిల్లా
- ఏ ఇంటి తలుపు తట్టినా కరెంట్ లొల్లే
- ఆర్థిక స్థోమతలేని పేదవారికీ తిప్పాలతో గోసలు
- ప్రజల కళ్ళుగప్పటానికి కొత్త కొత్త రూపాలలో మోసపూరిత పద్ధతుల్లో యేసుడే
- విద్యుత్ బిల్లులు చూసి బెంబేలెత్తిపోతున్న సామాన్య ప్రజలు
- విద్యుత్ బిల్లు షాకులు పూరీ గుడిసెకు రూ.27వేలు, రేకుల షెడ్డుకు రూ.84వేలు..!
- విధిలేని పరిస్థితుల్లో భార్యల పుస్తెలతాడు అప్పుచేయాల్సి వస్తోంది
- రెక్కాడితే కానీ డొక్కాడని తమకు అధిక బిల్లులు వేయడమేంటి..?
- నియోజకవర్గంలో సామాన్యులకు కరెంటు షాకులు..!!
- బిల్లుకు వడ్డీలేంది? ఫైన్‌లేంది?
- పట్టించుకోని విద్యుత్ అధికారులు
- మాజీ సర్పంచ్ రాఘవేందర్ రెడ్డి
- ఇస్రంపల్లి గ్రామస్తులు

**దేవరకద్ర ప్రతినిధి, జూన్ 26(తీన్మార్ న్యూస్):**

జిల్లాలోని ఇస్రంపల్లి గ్రామంలో కరెంటు బిల్లులు చుక్కలు చూపెడుతున్నయి. ప్రజలకు కరెంటు మరియు అధిక బిల్లులతో చూస్తూనే షాక్ తగిలే విధంగా పరిస్థితి మారిందని మాజీ సర్పంచ్ రాఘవేందర్ రెడ్డి ఆరోపణలు చేశారు. దేవరకద్ర నియోజకవర్గంలో ప్రజలకు కళ్ళుగప్పటానికి కరెంటు బిల్లులు కొత్త కొత్త రూపాలలో, మోసపూరిత పద్ధతుల్లో భారం వేస్తున్నాయని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. మహబూబ్‌నగర్ జిల్లా, దేవరకద్ర మండలం, ఇస్రంపల్లి గ్రామంలో విలేకరుల సమావేశంలో గ్రామ ప్రజలు, మాజీ సర్పంచ్ రాఘవేందర్ రెడ్డి మాట్లాడుతూ గ్రామస్తులు అదే కరెంట్.. అదే వాడకం.. కానీ బిల్లు మాత్రం గుండెలు బాదుకునేలా చేస్తోందని మొత్తుకుంటున్నారు. ఇన్నాళ్లు ఓ లెక్క ఇప్పుడో లెక్క విద్యుత్ శాఖ అధికారులు అంటున్నారని ప్రజలు వాపోయారు. ఈ బాదుడు దెబ్బకి సామాన్యుడు విలవిల్లాడిపోతున్నాడని, వందల బిల్లు వేలకు చేరితే చెల్లించేదెలా అని బోరుమంటున్నాడు. నెలకి 2వందలు, 3 వందలొచ్చే కరెంట్ బిల్.. ఏకంగా రూ.84 వేలు,54 వేలు, 48వేలు, 29వేలు, 27వేలు వచ్చేసరికి సామాన్య ప్రజలు షాకవుతున్నారు. ఏంటీ బిల్లు..? ఎందుకిలా వస్తోందంటూ గుండెలు బాదుకుంటున్నారని ఆరోపణలు చేశారు. దేవరకద్ర నియోజకవర్గం ఇస్రంపల్లి గ్రామంలో ఇప్పుడు ఏ ఇంటి తలుపు తట్టినా వీర బాదుడు లొల్లే. విద్యుత్ బిల్లు చూసి కరెంట్ ఆఫీస్‌కి పరుగులు తీస్తున్నారు జనం. లిమిటెడ్ యూనిట్స్ విద్యుత్ వాడినా.. బిల్ మాత్రం వేలల్లో ఎందుకు వస్తుందని ప్రజలు అధికారుల్ని ప్రశ్నిస్తున్నారని అన్నారు. కూలీ పనులు చేసుకుంటూ రేకుల షెడ్డులో ఉండే తమకు ఇంత బిల్లు వస్తే ఎలా చెల్లించాలని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. నిరుపేద, మధ్య తరగతి కుటుంబాల వాళ్లు పెద్ద మొత్తంలో వచ్చిన బిల్లులను చెల్లించలేకపోతున్నారని కోరారు. ఆర్థిక స్థోమతలేని వాళ్లు నిస్సహాయత వ్యక్తం చేస్తున్నారు. విధిలేని పరిస్థితుల్లో భార్యల పుస్తెలతాడు, అప్పుచేయాల్సి వస్తోందంటున్నారు. అధికారులు మాత్రం అయిదారు వాయిదాలు తీసుకున్నా ఫర్వాలేదు. కానీ బిల్ మాత్రం చెల్లించాల్సిందేనని చెబుతున్నారని ఆరోపించారు. రెక్కాడితే కానీ డొక్కాడని తమకు అధిక మొత్తంలో బిల్లులు వేయడమేంటని బాధితులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గతంలో వినియోగిస్తున్నట్టుగానే ఇప్పుడు విద్యుత్ వినియోగిస్తున్నాం. మరి ఛార్జీల్లో మాత్రం అంత తేడా ఎందుకొస్తుందని ప్రశ్నిస్తున్నారు. నిరుపేద, మధ్య తరగతి కుటుంబాల వాళ్లు పెద్ద మొత్తంలో వచ్చిన బిల్లులను చెల్లించలేకపోతున్నారని అన్నారు. కరెంట్ బిల్ ఏకంగా 84 వేల రూపాయలు రావడంతో%ో%దీంతో కంగుతిన్న బాధితుడు కరెంటు అధికారులకు తన ఇల్లు అమ్మేసి డబ్బులు తీసుకుని మిగతా డబ్బులు తనకు ఇవ్వాలని కోరారు. నియోజకవర్గం వ్యాప్తంగా చాలా చోట్ల పరిస్థితి ఇదే విధంగా మారటంతో సామాన్యులు ప్రభుత్వం పై మండిపడుతున్నారని అన్నారు. వాడకం తక్కువ, బిల్లు ఎక్కువ అన్నట్టు కరెంటు బిల్లులు కనబడటంతో గ్రామ వాసులు తెలంగాణ ప్రభుత్వం పై తీవ్ర విమర్శలు చేస్తున్నారు. కేవలం రెండు రూములు కలిగిన ఇళ్లల్లో కూడా లక్షల్లో మరియు వేళల్లో కరెంటు బిల్లులు రావడంతో సామాన్యుడు కి షాక్ ల మీద షాకులు తగులుతున్నాయని తెలిపారు. అధికారికంగా కరెంట్ చార్జీలు ఎన్ని సార్లు పెంచారో లెక్కే లేదు. అయితే ప్రభుత్వం చేసిన అవినీతి, డిస్కంలను దోచుకున్న దానికీ.. ప్రజల నుంచి బాదేస్తూండటమే అసలు విషాదమని అన్నారు. ఈ కార్యక్రమంలో మహమ్మద్ యూసుఫ్, బాలే సాప్, పత్తిలి షరీఫ్, కుర్వ ఆంజనేయులు, రాజ్ మహమ్మద్, మహబూబ్ పాసా తదితరులు పాలొగొన్నారు.

## బాలమ్మ గారి పార్థీవ దేహానికి నివాళులు అర్పించిన బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు క్యామ మల్లేష్



**ఇబ్రహీంపట్నం, జూన్ 26(తీన్మార్ న్యూస్):**

ఇబ్రహీంపట్నం నియోజకవర్గం, అబ్దుల్లాపూర్మెట్ గ్రామంలో గుండెపోటుతో మరణించిన తొర్పునూరి బాలమ్మ మరణ వార్తని స్థానిక నాయకుల ద్వార తెలుసుకున్న బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు క్యామా మల్లేష్ వారి పార్ధివాదేహానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ విషాద కార్యక్రమంలో అబ్దుల్లాపూర్మెట్ సర్పంచ్ చెరుకు కిరణ్ గౌడ్, బలిజగూడ సర్పంచ్ వీరాస్వామి గౌడ్, చెరుకు భాస్కర్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

## అఖిల్ ఆరోగ్యానికి మనమంతా మనవంతు సహాయం చేద్దాం

- మంచిరెడ్డి ప్రశాంత్ కుమార్ రెడ్డి
- లక్ష రూపాయల ఆర్థిక సహాయం అందజేత



**ఇబ్రహీంపట్నం, జూన్ 26(తీన్మార్ న్యూస్):**

రంగారెడ్డి జిల్లా, ఇబ్రహీంపట్నం నియోజకవర్గం, తుర్కయం జాల్ మున్సిపాలిటీ మునగనూర్ కి చెందిన కుంట అఖిల్ చౌదరి(8) తండ్రి కుంట నాగార్జున కాలేయ సమస్యతో బాధపడుతుండగా, హైదరాబాద్ లోని రెయిన్బో ఆసుపత్రిలో లివర్ మార్పు కోసం 18లక్షల రూపాయలు అవుతాయని రాష్ట్ర నాయకులు మంచి రెడ్డి ప్రశాంత్ కుమార్ రెడ్డి(బంటీ) ని సహాయం కోసం సంప్రదించగా రూ.1,00,000/- రూపాయలను ఎంకేఆర్ ఫౌండేషన్ ద్వారా మంజూరు చేసారు. ఈ సందర్భంగా మంచిరెడ్డి ప్రశాంత్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ క్రింధి వివరాలకు సంబంధించి ఫోన్ పే గూగుల్ పే నెంబర్ 9985880216. బ్యాంక్ అకౌంట్ నెంబర్ 50100117785497. ఐఎఫ్ఎస్సికోడ్ : హెచ్‌డీఎఫ్‌సీ 0004095 ఖాతాదారుని పేరు కుంట నాగార్జున అఖిల్ వైద్యం కోసం ప్రతి ఒక్కరు కూడా తోచిన సహాయం అందించాలని కోరారు.

## పాతబస్తీలో స్వచ్ఛందంగా పాఠశాలల బంద్

- ఏబీవీపీ జిల్లా కన్వీనర్ సభావట్.కళ్యాణ్

**హైదరాబాద్, జూన్ 26(తీన్మార్ న్యూస్):**



అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ రాష్ట్ర శాఖ పిలుపుమేరకు ఈరోజు జిల్లాలో పాఠశాలల బంద్ నిర్వహించారు. స్వచ్ఛందంగా బంద్ పాటించారు. ఈ సందర్భంగా ఏబీవీపీ కోఠి జిల్లా కన్వీనర్ సభావట్. కళ్యాణ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం సిద్ధించి తొమ్మిది సంవత్సరాలు గడుస్తున్నా ఇప్పటివరకు ప్రభుత్వ పాఠశాలల్లో కనీస మౌలిక వసతులు కల్పించడంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విఫలమైందని, టీచింగ్ నాన్ పోస్టుల భర్తీ లేక ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల పరిస్థితి దారుణంగా తయారైందని. ప్రైవేట్, కార్పొరేట్ పాఠశాలల ఫీజుల దోపిడీ రోజురోజుకు మితిమీరుతున్న ప్రభుత్వం పట్టించుకున్న పాపాన పోలేదని ప్రభుత్వం స్పందించి సమస్యల పరిష్కారం దిశగా కృషి చేయాలని ఈ సందర్భంగా వారు రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

## పాత మత్తడి వాగునే కొనసాగించాలని కలెక్టర్ కు రైతుల వినతి

**రాజపేట, జూన్ 26(తీన్మార్ న్యూస్):**

కాళేశ్వరం ప్రాజెక్టులో భాగంగా 15 ప్యాకేజీ కాలువ నిర్మాణంలో భాగంగా జాల చెరువు నుండి కుర్రారం చెరువుకు కొత్త కాలువ కాకుండా పాతమత్తడి వాగునే కొనసాగించాలని కాంట్రాక్టర్ ల గురించి కాకుండా రైతుల భూములు లాక్కోవడం దారుణం అని సోమవారం జాల, కొత్తజాల, సింగారం రైతులు కలెక్టర్ కార్యాలయంలో కలెక్టర్ కి వినతి పత్రం అందజేశారు.



## నిరుపేద కుటుంబాలకు బి ఎన్ ఆర్ ట్రస్ట్ చేయూత

**యాచారం, జూన్ 26(తీన్మార్ న్యూస్):**



బిఎన్ఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిరుపేద కుటుంబానికి సోమవారం ఆర్థిక సాయం అందించారు. నందివనపర్తి గ్రామానికి చెందిన యంజాల వినోద్ ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడిన విషయం తెలుసుకుని బిఎన్ఆర్ ట్రస్ట్ ఛైర్మన్ శేఖర్ రెడ్డి అక్కడికి చేరుకొని ఆరోగ్య పరిస్థితులు తెలుసుకొని ధైర్యం నింపి అవసరాల నిమిత్తం రూ.10,000/- వేల రూపాయల ఆర్థిక సహాయం చేసి కుటుంబానికి అండగా నిలిచారు. అలాగే ఆరోగ్యం త్వరగా కోలుకోవాలని కోరుకున్నారు. తమ కుటుంబానికి ఆపద సమయంలో అండగా నిలిచిన బిఎన్ఆర్ ట్రస్ట్ ఛైర్మన్ శేఖర్ రెడ్డి కి యంజాల వినోద్ ప్రత్యేకంగ కృతజ్ఞతలు తెలియజేసారు.

## అధిక ఫీజులు అరికట్టాలి



**తుర్కపల్లి, జూన్ 26(తీన్మార్ న్యూస్):**

తెలంగాణ రాష్ట్రంలో ప్రైవేట్ కళాశాలలో మరియు స్కూల్స్ నందు అధిక పీజులు వసూలు చేస్తున్న యాజమాన్యం లను నియంత్రణ చేయాలనీ మరియూ ప్రభుత్వ స్కూల్ లో మౌళిక వసతులు కలిపించాలని తెలంగాణా ప్రభుత్వం విద్యా శాఖ దీనిపై తగిన చర్యలు తీసుకొని పేద విద్యార్థులకు అండగా ఉండాలని ఏ బి వి పి ఈ రోజు విద్యాసంస్థల బంద్ కి పిలుపు తుర్కపల్లి మండలంలో విద్యాసంస్థలు బంద్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు కందుకూరి వేణు, కట్కూరి గణేష్ గౌడ్, కార్యదర్శి సాయి నిఖిల్, రాజు, అరవింద్, సంయుక్త కార్యదర్శి గోకుల మధు, పాముల రాజు, ఆకుల దుర్గా ప్రసాద్, ఆకుల భాను, శివ, భరత్, నితిన్, కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

## సీనియర్ అసిస్టెంట్ వెంకట్‌రెడ్డికి సన్మానం



**రాజాపేట, జూన్ 26(తీన్మార్ న్యూస్):**

రాజాపేట తాసిల్దార్ కార్యాలయంలో చక్కటి విధులు నిర్వహించి బదిలీపై బొమ్మలరామారం మండలానికి బదిలీపై వెళ్తున్న సీనియర్ అసిస్టెంట్ వెంకట్ రెడ్డిని సోమవారం రాజాపేట మండల బిఆర్ఎస్ మహిళా అధ్యక్షురాలు ఎడ్ల బాల్ లక్ష్మి ఆయనను తన కార్యాలయంలో తహసిల్దార్ తో కలిసి సన్మానించి వీడ్కోలు పలికారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ రవికుమార్, బీసీ సంఘం నాయకులు జూకంటి ప్రవీణ్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నెమలి మహేందర్ గౌడ్, మండల బిఆర్ఎస్ నాయకులు బొంగుని ఉప్పలయ్య, శ్రీనాథ్ గౌడ్, సుమన్ తదితరులు పాల్గొన్నారు.

## రోజుకు చేరుకున్న రిలే దీక్షలు




**రాజపేట, జూన్ 26(తీన్మార్ న్యూస్):**

మండలంలోని రఘునాథపురం గ్రామాన్ని మండలంగా పరిపాలన సౌలభ్యం మేరకు ఏర్పాటుచేసి గెజిట్ ను విడుదలచేయలని డిమాండ్ చేశారు. శనివారం రోజున గ్రామస్తులు చేపట్టిన దీక్ష 321 వ రోజు చేరుకుంది. చుట్టు ఉన్న గ్రామప్రజల, మహిళలు యువకులు పెద్దలు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఎంపీటీసీ బుడిగే రేణుక పెంటయ్య గౌడ్, చల్లురి చిన్నపోచయ్య, కొన్నే పోచయ్య, బండారీ రాజు, కలకుట్ల కొమురయ్య, బిజ్జల వెంకటిలింగం, కటకం నగేష్, కటకం శివ, బొమ్మ నరేశ్, కటకం ప్రశాంత్, కటకం గణేష్, తుంగ యాదగిరి, గొర్రె%శీ%కల శంకరయ్య, గణపురం నర్సింహులు, బల్ల బాలరాజు లెల్లెపటి పాపిరెడ్డి, యం.డి.హుషేన్, లెల్లపటి నర్సిరెడ్డి, తాటి ప్రభాకర్ పాము సత్తయ్య, ఆడెపు శ్రీశేలం, కొనసాగుతున్న రిలే నిరాహారదీక్షలు మండల ఏర్పాటే లక్యంగా దీక్షలలో పాల్గోన్న అన్ని గ్రామాల (జె.ఎ.సి) అఖిలపక్ష నాయకులు పాల్గొన్నారు.

## గొంగిడి దంపతులు కలిసిన ఆలేరు మార్కెట్ కమిటీ పాలకవర్గం





**రాజాపేట, జూన్ 26(తీన్మార్ న్యూస్):**

ప్రభుత్వ విప్ గొంగిడి సునీత మహేందర్రెడ్డి, టెస్కాబ్ వైస్ ఛైర్మన్ గొంగిడి మహేందర్ రెడ్డి లను సోమవారం నూతనగా నియమితులైన మార్కెట్ కమిటీ పాలకవర్గం కలిసి ఆశీస్సులు పొందారు. ఈ సందర్భంగా వారిని శాల్వాతో సత్కరించి అభినందించారు. మిఠాయి అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలేరు మార్కెట్ కమిటీ ఛైర్మన్ మోత్కుపల్లి జ్యోతి ప్రవీణ్, బొందుగులకు చెందిన డైరెక్టర్ మర్ల నాగరాజు తదితరులు ఉన్నారు.

# ప్రభుత్వ విద్యారంగాన్ని విస్మరిస్తున్న రాష్ట్ర ప్రభుత్వం









- ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు టి.ప్రవీణ్

**ఖమ్మం జిల్లా ప్రతినిధి, జూన్ 26(తీన్మార్ న్యూస్):**

ఖమ్మం జిల్లా ప్రతినిధి, జూన్ 26(తీన్మార్ న్యూస్): భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) తెలంగాణ రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా ఖమ్మం జిల్లా కలెక్టరేట్ ముందు నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు టి.ప్రవీణ్ మాట్లాడుతూ విద్యా సంవత్సరం ప్రారంభమై నేటికీ 15 రోజుల పైన గడుస్తా ఉన్న ఇప్పటివరకు కూడా అన్ని పాఠశాలలో కళాశాలలో పార్టీ పుస్తకాలు పూర్తి స్థాయిలో అందించినటువంటి పరిస్థితి లేదు. అదేవిధంగా పాఠశాలలో విద్యార్థులకు రెండు జతల యూనిఫామ్ లను అందిస్తామని చెప్పారు కానీ ఎక్కడా కూడా ఇచ్చినటువంటి పరిస్థితి కనబడటం లేదు జిల్లా వ్యాప్తంగా ఖాళీగా ఉన్నటువంటి లెక్చరర్ పోస్టులు టీచర్ పోస్టులు భర్తీ చేయాలని అదేవిధంగా ఖమ్మం జిల్లా మొత్తంలో ఇద్దరు మాత్రమే రెగ్యులర్ ఎంఈవోలు ఉన్నారని మిగిలిన 19 మంది ఎంఈఓ హెచ్ఎం లుగా పనిచేస్తూ, ఎంఈఓ లు గా ఉన్నారని తక్షణమే 19 మంది రెగ్యులర్ ఎంఈఓలని నియమించాలని అదేవిధంగా బీసీ వసతి గృహాల్లో అడ్మిషన్ చేసుకునేందుకు ఆన్లైన్ విధానాన్ని తీసుకొచ్చారని తక్షణమే దాని రద్దు చేయాలని, కార్పొరేట్ ప్రైవేటు విద్యాసంస్థల్లో ఫీజులు దోపిడీని అరికట్టాలని మధ్యాహ్న భోజనానికి అధిక నిధులను కేటాయించి నాణ్యమైన భోజనాన్ని విద్యార్థులకు అందించాలని, జిల్లా వ్యాప్తంగా ఉన్నటువంటి గురుకులాలకు సొంత భవనాలు నిర్మించాలని, పెండింగ్లో ఉన్న స్కాలర్షిప్స్ రియంబర్స్మెంట్ వెంటనే విడుదల చేయాలని పెరిగిన ధరలకు అనుగుణంగా మెస్ కాస్మోటిక్ ఛార్జీలను పెంచాలని, అన్ని బడులను మన ఊరు మనబడి కింద చేర్చాలని, ఆయన అన్నారు అదేవిధంగా విద్యా రంగంలో ఉన్న సమస్యలన్నిటినీ పరిష్కరించాలని, లేని పక్షంలో ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో చలో హైదరాబాద్ పిలిపిస్తామని అసెంబ్లీ ముట్టడి నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కమిటీ సభ్యులు పర్వీన్ జిల్లా కమిటీ సభ్యులు సాయి, నవ్య, సంగీత, నాయకులు వీరేందర్, రాగిణి, సరళ, సుమలత, షరీఫా, సమీరా, తదితరులు పాల్గొన్నారు.

## గురుకులాలకు సొంత భవనాలు నిర్మించాలి



**దామరచర్ల, జూన్ 26(తీన్మార్ న్యూస్):**

ఉమ్మడి నల్లగొండ జిల్లా వ్యాప్తంగా ఉన్నటువంటి అద్దె భవనాల్లో నడుస్తున్న బీసీ గురుకులాలు పాడుబడ్డ భవనాలను, పాత రైస్ మిల్లులను అద్దె గురుకులాలుగా మార్చి పసి పిల్లల ప్రాణాలను గాలికి వదిలేస్తున్న నల్లగొండ జిల్లా ఆర్సిఓ ని తక్షణమే సస్పెండ్ చేయాలని బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ పగిడి జీడయ్య యాదవ్ అధ్యక్షతన జరిగిన ముట్టడి లో బీసీ విద్యార్థి యువజన సంక్షేమ సంఘాలు, మాల మహానాడు, ఎమ్మార్పీఎస్ సంఘాల ఆధ్వర్యంలో ఆర్సిఓ ఆఫీసును ముట్టడించారు. ఈ సందర్భంగా బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు దుడుకు లక్ష్మీనారాయణ, బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ పగిడి జీడయ్య యాదవ్, బీసీ యువజన సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ తిరుమలగిరి అశోక్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థుల భవిష్యత్తు కోసం గురుకులాలను ప్రవేశపెడుతుంటే అధికారులు మాత్రం కాసులకి కక్కుర్తిపడి పాడుపడ్డ పాత భవనాలను, పాత రైస్ మిల్లులను అద్దె బీసీ గురుకుల భవనాలుగా మార్చి కనీసం మౌలిక వసతులు లేకున్నా గురుకులాలుగా మార్చి విద్యార్థుల ప్రాణాలను తీస్తున్నారని ఆరోపించారు. అంతేగాకుండా ఒక్కో బీసీ గురుకులం భవనంలో నాలుగైదు నియోజకవర్గాల బీసీ గురుకుల పాఠశాలలను పిల్లలను ఇరుకు గదులలో ఉంచుతూ ఇబ్బందులకు గురిచేస్తున్నారన్నారు. అదేవిధంగా మహిళా బీసీ గురుకులాల్లో పురుష సిబ్బంది నియమిస్తూ ప్రభుత్వ నిబంధనలను ఉల్లంఘిస్తూ అక్రమాలకు పాల్పడుతున్నారని ఆరోపించారు. తక్షణమే అద్దె భవనాల్లో నడుస్తున్నటువంటి బీసీ గురుకులన్నిటికీ సొంత బిల్డింగ్ నిర్మించాలని, నియోజకవర్గానికి మరొక రెండు చొప్పున రాష్ట్రవ్యాప్తంగా 200 బీసీ గురుకులాలను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు పోలగాని వెంకటేష్ గౌడ్, మాల మహానాడు విద్యార్థి విభాగం జాతీయ ప్రధాన కార్యదర్శి తాళ్లపల్లి సురేష్, ఎమ్మార్పీఎస్ మిర్యాలగూడ నియోజకవర్గ కన్వీనర్ సందాల శంబయ్య మాదిగ, బీసీ సంక్షేమ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కర్నాటి యాదగిరి, లక్ష్మీనారాయణ, రవి, సాదు, వెంకన్న, ఆంజనేయులు, శ్రీనివాస్, రమేష్, మహేష్, విద్యార్థినిల తల్లిదండ్రులు కూడా పాల్గొన్నారు.

## రైతుల ఖాతాల్లోకి రైతు బంధు

- ఆనందోత్సవాల్లో రైతులు
- బిఆర్ఎస్ పార్టీ మండల సెక్రటరీ జనరల్ సంధిలా భాస్కర్ గౌడ్



**రాజాపేట, జూన్ 26(తీన్మార్ న్యూస్) :**

రైతుల ఖాతాల్లో రైతుబంధు విడుదల చేసినట్లు మండల సెక్రటరీ జనరల్ సంధిలా భాస్కర్ గౌడ్ తెలిపారు. సోమవారం మండల కేంద్రంలో ఆయన మాట్లాడుతూ వానాకాలం సంబంధించిన రైతుబంధు సోమవారం నుండి రైతుల ఖాతాల్లో బిఆర్ఎస్ ప్రభుత్వం జమ చేస్తున్నారని ఈ వానాకాలం పంట కోసం70.54 లక్షల మంది రైతులకు. రూపాయలు.7.877. కోట్ల పెట్టుబడి సాయం సోమవారం నుంచి రైతుల ఖాతాల్లో జమ చేస్తుందని అన్నారు. రైతులకు పెట్టుబడింది ఇచ్చి చేనుకు చేవనిచ్చి వ్యవసాయానికి జవస్తత్వాన్ని ఇచ్చి తెలంగాణను అన్నపూర్ణను చేసిన కర్షకహితుడు. ముఖ్యమంత్రి కేసీఆర్ కి రైతు లోకం హృదయపూర్వక ధన్యవాదాలు చెబుతున్నదని కొనియాడారు. దీనితో రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారని తెలిపారు. ప్రైవేటు వ్యక్తుల దగ్గర అప్పులు తీసుకోవద్దని రైతుబంధు తో పాటు సంబంధిత బ్యాంకుల్లో రైతు రుణాలు పొంది వ్యవసాయ పనులు చేపట్టాలని రైతులకు మండల అధ్యక్షులు లింగాల రమణారెడ్డి సూచించారు. రైతు బంధు పథకం ద్వారా రైతులకు వానాకాలం యాసంగి రెండు పంటలకు ఎకరానికి రూ.10000/- చొప్పున రాష్ట్ర ప్రభుత్వం పెట్టుబడి అందించడం దేశ వ్యవసాయ రంగంలో విప్లాత్మక కార్యచరణగా సత్ఫలితాలనుస్తుందని, దేశంలో ఏ రాష్ట్రంలో చేయని రైతు బంధు రైతు బీమా 24 గంటల కరెంట్ మన రాష్ట్రంలో ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రవేశపెట్టారని, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయ అనుకూల కార్యాచరణ దేశానికే ఆదర్శంగా నిలిచిందని ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

## మహా రైతులతో ముచ్చటించిన తలసాని

**షోలాపూర్,జూన్26(తీన్మార్ న్యూస్) :**

మహారాష్ట్ర రైతులతో రాష్ట్ర పశుసంవర్ధక శాఖ మంత్రి తలసాని శ్రీనివాసయాదవ్ ముచ్చటించారు. ముఖ్యమంత్రి కేసీఆర్ వెంట ఆయన సోలాపూర్ వెళ్లారు. మార్గమధ్యలో మంత్రి తలసాని రైతులతో మాటకలిపారు. తెలంగాణలో సీఎం కేసీఆర్ ఆధ్వర్యంలో రైతు సంక్షేమానికి అమలు చేస్తున్న వ్యవసాయానికి ఉచిత 24 గంటల విద్యుత్, పంట పెట్టుబడి కోసం ఎకరానికి రూ.10వేల ఆర్థిక సాయం, రైతుబీమా తదితర పథకాలపై వివరించారు. ఈ సందర్భంగా రైతులు ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలపై హర్షం వ్యక్తం చేశారు. తమ రాష్ట్రంలో ఇలాంటి పథకాలు ఏమీ లేవని చెప్పారు. తమకు తెలంగాణ తరహాలో అందిస్తున్న రైతు పథకాలు కావాలన్నారు. రాబోయే ఎన్నికల్లో మహారాష్ట్రలో బీఆర్ఎస్‌ను గెలిపించుకుంటామని చెప్పారు.

## మాదక ద్రవ్యాల వల్ల ఆరోగ్యం, జీవితం నాశనం

- పూర్తి నిరోధానికి ప్రతి ఒక్కరు బాధ్యత వహించాలి
- ఆలేరు జూనియర్ సివిల్ కోర్టు జడ్జి సూర సుమలత

**రాజాపేట, జూన్ 26(తీన్మార్ న్యూస్) :**

మాదకద్రవ్యాల వినియోగం వల్ల వ్యక్తి ఆరోగ్యం జీవితం నాశనమవుతుందని ఆలేరు జూనియర్ సివిల్ కోర్టు జడ్జి, రాజపేట మండల లీగల్ సర్వీసెస్ అథారిటీ చైర్మన్ సూర సుమలత అన్నారు. సోమవారం రాజాపేట లోని సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల, కళాశాలలో మాదకద్రవ్యాల దుర్వినియోగం అక్రమ రవాణాకు వ్యతిరేకంగా అంతర్జాతీయ దినోత్సవం పురస్కరించుకొని ఏర్పాటు చేసిన ప్రత్యేక సమావేశంలో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. మాదకద్రవ్యాలు వినియోగంతో ఆర్థిక నష్టం, ప్రాణ నష్టం తోపాటు చట్ట వ్యతిరేక కార్యకలాపం కావడంతో కేసుల పాలవుతారని వివరించారు. ప్రస్తుతం ఐదు శాతం కంటే ఎక్కువగా ప్రపంచంలో మాదకద్రవ్యాల వినియోగం జరుగుతుందని, ప్రత్యక్షంగా పరోక్షంగా 25 శాతం సంబంధాలు కలిగి ఉన్నారని వివరించారు. తల్లిదండ్రుల ఆశయాలు నెరవేర్చేందుకు లక్ష్యాలు సాధించుకునేందుకు విద్యార్థులు ముందుకు సాగాలని భవిష్యత్తులో ఉన్నత శిఖరాలు అధిరోహించాలని విద్యార్థులకు తెలిపారు. గురుకుల విద్యాసంస్థల లక్ష్యాలను నెరవేర్చాలని సూర సుమలత కోరారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ సిహెచ్ నరసింహచార్యులు, ఎస్సై సుధాకర్ రెడ్డి, బార్ అసోసియేషన్ అధ్యక్షులు రావుల రవీందర్ రెడ్డి, లీగలైడ్ కౌన్సిల్ పెంట రమేష్, మాజీ అధ్యక్షులు సీస శ్రీనివాస గౌడ్, బార్ సోసియేషన్ ప్రధాన కార్యదర్శి గొట్టిపాముల సాయికృష్ణ, న్యాయవాదులు పోశెట్టి, రవికుమార్ లు పాల్గొని మాట్లాడారు. ఆంగ్ల ఉపాధ్యాయులు ప్రవీణ్ వేదిక పైకి ఆహ్వానించారు. ప్రిన్సిపల్ చార్యులు, వ్యాపార సంఘం పక్షాన పెద్ది సంతోష్ కుమార్ ఉప్పల రమేష్ లు జడ్జిని సత్కరించారు. అంతకుముందు స్కౌట్ విద్యార్థులు జడ్జికి గౌరవ వందనం చేయగా అనంతరం పాఠశాల కళాశాలను సందర్శించారు. డిసెంబరు 7, 1987 నాటి 42/112 తీర్మానం ద్వారా మాదకద్రవ్యాల రహిత అంతర్జాతీయ సమాజం యొక్క లక్ష్యాన్ని సాధించడానికి చర్య సహకారాన్ని బలోపేతం చేయాలనే దాని సంకల్పానికి వ్యక్తీకరణగా జూన్ 26 ని మాదకద్రవ్యాల దుర్వినియోగం అక్రమ రవాణాకు వ్యతిరేకంగా అంతర్జాతీయ దినోత్సవంగా పాటించాలని జనరల్ అసెంబ్లీ నిర్ణయించిందని తెలిపారు. ప్రపంచవ్యాప్తంగా ఉన్న వ్యక్తులు, సంఘాలు, వివిధ సంస్థలచే ప్రతి సంవత్సరం మద్దతునిస్తుందని, ఈ గ్లోబల్ ఆచారం చట్టవిరుద్ధమైన మాదకద్రవ్యాలు సమాజానికి ప్రాతినిధ్యం వహిస్తున్న ప్రధాన సమస్యపై అవగాహన పెంచడం లక్ష్యంగా పెట్టుకుందని జడ్జి సూర సుమలత అన్నారు. అనంతరం గురుకుల కళాశాల ను సందర్శించిన జడ్జి పూర్తిగా అసంతృప్తి చెందారు. నిర్వాహన పరిస్థితులను స్వయంగా పరిశీలించి అసహనానికి లోనయ్యారు.







## ఎంపిడివోపై దాడికి యత్నం

**ములుగు,జూన్26(తీన్మార్ న్యూస్) :**

జిల్లాలో ఎంపిడీవో పై దాడి చేసేందుకు ఆరుగురు వ్యక్తులు యత్నించారు. స్కూటీపై వెళుతున్న అధికారిని కారులో వెంబడించినట్లు పోలీసులకు ఎంపీడీవో ఫిర్యాదు చేశారు. ఇంకుడు గుంతల ఎంబీని విలేజ్ సెక్రటరీ రికార్డు చేయలేదని, ఆ కోపంతో తనపై దాడికి యత్నించారని పోలీసులకు ఎంపీడీవో శ్రీనివాస్ ఫిర్యాదు చేశారు. దీంతో పోలీసులు ఆరుగురిపై కేసు నమోదు చేశారు. అందులో ఇద్దరిని అదుపులోకి తీసుకున్నారు. కాగా ఇటీవల అధికారులపై అధికారపార్టీకి చెందిన వారు దాడులు చేస్తున్నారు. వాళ్ళ అక్రమాలను ప్రశ్నిస్తున్నందుకు ఇటీవల రిటైర్డ్ ఎంపీడీవో రామకృష్ణయ్యను జనగామ జిల్లాలో దారుణంగా హత్య చేశారు. ఈ ఘటనలో బీఆర్ఎస్ పార్టీకి చెందిన జడ్పీచైర్‌పర్సన్ భర్త కూడా ఉన్నాడు. ఉద్యోగులపై దాడులకు పాల్పడడం స్థానికంగా కలకలం రేగుతోంది.

## ఉన్నత విద్యామండలి చైర్మన్‌గా ప్రొఫెసర్ లింబ్రాది

- ఉత్తర్వులు జారీచేసిన ప్రభుత్వం

**హైదరాబాద్,జూన్26(తీన్మార్ న్యూస్) :**

తెలంగాణ ఉన్నత విద్యామండలి చైర్మన్‌గా ప్రొఫెసర్ ఆర్ లింబ్రాదిని ప్రభుత్వం నియమించింది. ఈ మేరకు ప్రభుత్వ కార్యదర్శి వాకాటి కరుణ ఉత్తర్వులు జారీ చేశారు. ప్రస్తుతం ఆయన ఉన్నత విద్యామండలి ఇన్‌చార్జిగా కొనసాగుతున్నారు. గత ఉన్నత విద్యామండలి చైర్మన్ పాపిరెడ్డి పదవీ కాలం ముగిసిన అనంతరం ఆయన బాధ్యతలు స్వీకరించారు. మూడేళ్ల పాటు పదవిలో కొనసాగనున్నారు. మరో వైపు ఉన్నత విద్యామండలి వైస్ చైర్మన్‌గా ఎస్‌కే మహమూద్‌ను నియామకమయ్యారు. ఆయన ఉస్మానియా యూనివర్సిటీ బోటనీ ప్రొఫెసర్‌గా పని చేసి ఉద్యోగ విరమణ చేశారు. మూడేళ్ల పాటు పదవిలో కొనసాగనున్నారు.

# మహారాష్ట్రకు బయలుదేరిన కెసిఆర్















**భారీ కాన్వాయ్‌తో మంత్రులతో కలసి పయనం**

హైదరాబాద్,జూన్26(తీన్మార్ న్యూస్) : ముఖ్యమంత్రి కేసీఆర్ మహారాష్ట్ర పర్యటనకు బయల్దేరారు. రెండు రోజుల పర్యటనలో భాగంగా హైదరాబాద్‌లోని ప్రగతి భవన్ నుంచి రోడ్డు మార్గాన రెండు ప్రత్యేక బస్సులు, 600 కార్లతో కూడిన భారీ కాన్వాయ్‌తో బయలుదేశారు. సీఎం కేసీఆర్ వెంట మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు, ముఖ్యనాయకులు ఉన్నారు. మధ్యాహ్నం మహారాష్ట్రలోని ధారాశివ్ జిల్లా ఒమర్గాకు చేరుకుంటారు. ఒమర్గాలో మధ్యాహ్న భోజనం చేసి, అక్కడి నుంచి సాయంత్రం 4.30కి సోలాపూర్ బయలుదేరుతారు. రాత్రి సోలాపూర్‌లోనే బస చేస్తారు. మంగళవారం ఉదయం 8 గంటలకు సోలాపూర్ నుంచి పండరీపురం చేరుకుంటారు. పండరీపురంలోని విఠోభారుక్మిణి మందిర్‌లో సీఎం కేసీఆర్, మంత్రులు, ప్రజాప్రతినిధులు ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు. ఆ తరువాత సోలాపూర్ జిల్లా సర్కోలి గ్రామంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాల్గొంటారు. ఈ సభలోనే సోలాపూర్ జిల్లాలో ప్రముఖ నాయకుడు భగీరథ్ బాల్కే సహా పలువురు నేతలు కేసీఆర్ సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరనున్నారు. మధ్యాహ్నం 3 గంటలకు అక్కడి నుంచి ధారాశివ్ జిల్లాలోని శక్తిపీఠమైన తుల్జాభవానీ అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేసిన అనంతరం హైదరాబాద్‌కు పయనమవుతారు. సీఎం కేసీఆర్ పర్యటనకు మహారాష్ట్రలోని బీఆర్ఎస్ శ్రేణులు విస్తృత ఏర్పాట్లు చేశాయి. తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమ సమయంలో కేసీఆర్ 'చలో ఢిల్లీ' కార్యక్రమానికి పిలుపునిచ్చి హైదరాబాద్ నుంచి ఢిల్లీకి భారీ కార్ల ర్యాలీని చేపట్టి యావత్ దేశ దృష్టిని ఆకర్షించారు. ప్రస్తుతం మహారాష్ట్రలో బీఆర్ఎస్ విజృంభిస్తున్నది. సీఎం కేసీఆర్ ఇచ్చిన 'అబ్ కీ బార్ కిసాన్ సర్కార్' నినాదం మహారాష్ట్ర రాజకీయాల్లో సంచలనం సృష్టిస్తున్నది. ఈ సమయంలో నాటి చలో ఢిల్లీని తలపిస్తూ మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు ఇతర ప్రజాప్రతినిధులతో కేసీఆర్ మహారాష్ట్రలో పర్యటించేందుకు రోడ్డుమార్గాన్ని ఎంచుకోవటం అందరి దృష్టినీ ఆకర్షిస్తున్నది.

# రైతుల సమస్యలపై 30న మహాధర్నా

- ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం వెల్లడి

**గుంటూరు,జూన్26(ఆర్ఎన్ఎ):**

రైతులు ఎదుర్కొంటున్న సమస్యలపై ఈనెల 30న విజయవాడ అలంకార సెంటర్ వద్ద మహాధర్నాను చేపట్టినట్లు ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం తెలిపింది. దీనిని జయప్రదం చేయాలని గుంటూరు జిల్లా అధ్యక్షులు జొన్న.శివశంకరరావు పిలుపునిచ్చారు. ఈ మేరకు రైతులు ,కౌలు రైతు నాయకులతో విస్తృత ప్రచారం చేపట్టారు. ఈ సందర్భంగా శివశంకరరావు మాట్లాడుతూ.. గత సంవత్సరం అధిక వర్షాల వలన పంటలు దెబ్బతిని రైతన్న పూర్తిగా నష్టపోయారన్నారు. ఒక్క రైతుకి పరిహారం అందలేదని, రైతు భరోసా కేంద్రాల ద్వారా ఆదుకుంటామన్న ప్రభుత్వం రైతులను మోసం చేసిందని ఆయన విమర్శించారు. అదేవిధంగా పండించిన పంటలకు మద్దతు ధర లేకపోవడం వలన పంటలను తక్కువ ధరకు అమ్ముకోవాల్సిన దుస్థితి రైతులకు ఏర్పడిందని ఆయన దుయ్యబట్టారు. ఒకవైపున అకాల వర్షాలు, మరోవైపున ప్రకృతి వైపరీత్యాలు సంభవించి పండిన పంటలకు సరైన మద్దతు ధర లేకపోవడం రైతులు అప్పులు ఊబిలో కూరుకుపోయారన్నారు. మూలిగే నక్క మీద తాటికాయ పడ్డ చందాన వ్యవసాయ మోటార్లకు విద్యుత్ మీటర్లు పెట్టేందుకు, నరేంద్ర మోడీ విధానాలను తూచా తప్పకుండా ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి అమలు చేస్తున్నారని ఆయన మండిపడ్డారు. కేంద్ర బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలలో భాగంగా రైతాంగ వ్యతిరేక చట్టాలను రైతులు వ్యతిరేకించినప్పటికీ , రైతులపై భారాలు వేసేందుకే విద్యుత్ సంస్కరణలు తీసుకువచ్చి వ్యవసాయ మోటార్లకు విద్యుత్ మీటర్లు పెడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. తాడేపల్లి మండలంలోని కుంచనపల్లి ఆంధ్ర రత్న పంపింగ్ స్కీం నుండి ప్రాతూరు గుండె మెడ చిరావూరు తదితర గ్రామాలకు వెళ్లే పంట కాలవ వ్యర్ధాలతో పూడుకు పోయిందన్నారు. దీనివలన రైతులకు సాగునీరుకు బదులు మురుగునీరు పారుతుందని, తక్షణమే పంట కాలువను రిపేరు చేసి, రైతుల పంట పొలాలకు నీరు అందించే విధంగా చర్యలు చేపట్టాలని, తదితర డిమాండ్లతో విజయవాడలో జరుగు మహా ధర్నాకు రైతులు పెద్ద ఎత్తున కదలి రావాలని ఆయన పిలుపునిచ్చారు.

## పెంచిన విద్యుత్ ఛార్జీలపై ఆందోళన

- 30న సబ్‌స్టేషన్‌ల వద్ద ధర్నాలకు లెఫ్ట్ పిలుపు

**గుంటూరు,జూన్26(తీన్మార్ న్యూస్) :**

విద్యుత్ ఛార్జీల పెంపునకు వ్యతిరేకంగా ఈనెల 30న వామపక్షాల ఆధ్వర్యంలో విద్యుత్ కార్యాలయాలు, సబ్‌స్టేషన్‌ల వద్ద ధర్నాలకు పిలుపునిచ్చారు. పెంచిన ధరలతో సామాన్యులు కుదేలవుతున్నారని లెఫ్ట్ నేతలు మండిపడ్డారు. ధర్నాలను జయప్రదం చేయాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు సి.హెచ్.బాబురావు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా బాబురావు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎవరితో సంప్రదించకుండా, ఏకపక్షంగా విద్యుత్ ఛార్జీలు పెంచిందన్నారు. సర్దుబాటు ఛార్జీలు, ట్రూఅప్ ఛార్జీలు, ఇంధన ఛార్జీలు, స్థిర ఛార్జీల పేరుతో అసలు బిల్లు కంటే అదనపు ఛార్జీల భారం మోపిందన్నారు. 2014 నుండి 2019 వరకూ వినియోగించుకున్న విద్యుత్‌పై రూ.2900 కోట్లు, ఇప్పుడు వినియోగదారునిపై భారాలు మోపడం అన్యాయమని, తక్షణమే ట్రూఅప్, సర్దుబాటు ఛార్జీలను ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. కేంద్రంలో బిజెపి అధికారంలోకి వచ్చాక నిత్యావవసర సరుకుల ధరలు, పెట్రోలు, డీజిల్, వంట గ్యాస్ ధరలు పెరిగిపోయాయని, ఇప్పుడు విద్యుత్ ఛార్జీలు కూడా పెంచారని విమర్శించారు. పోలవరం నిర్వాసితులకు నష్టపరిహారం ఇవ్వాలని జరుగుతున్న పాదయాత్రకు సిపిఎం జిల్లా కమిటీ సంఘీభావం తెలిపిందన్నారు. సిపిఎం జిల్లా కార్యదర్శి పాశం రామారావు మాట్లాడుతూ మంగళగిరి నియోజకవర్గంలో గత 50 ఏళ్ల నుండి వివిధ రకాల ప్రభుత్వ భూముల్లో నివాసముంటున్న పేదలకు ఇళ్ల పట్టాలు మంజూరు చేయాలని, రాజధాని ప్రాంతంలో ఏ గ్రామంలోని పేదలకు ఆ గ్రామంలోనే ఇళ్ల స్థలాలు ఇవ్వాలని, ఆ ప్రాంతంలోని పేదలకు ఉపాధి అవకాశాలు కల్పించాలని కోరారు. పోలవరం నిర్వాశితుల పాదయాత్రకు సంఘీభావంగా ప్రజలు ఆర్థిక, వస్తు రూపేణా సహకారం అందించాలని కోరారు. వ్యవసాయ సీజన్ ప్రారంభమైన నేపథ్యంలో అన్ని రకాల విత్తనాలు, ఎరువులు, పురుగు మందులు అందుబాటులో ఉంచాలన్నారు. భూయజమాని సంతకంతో నిమిత్తం లేకుండా కౌలు రైతులకు గుర్తింపు కార్డులు ఇచ్చి, పంట రుణాలు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. గుంటూరు ఛానల్, కొండవీడు వాగులో పేరుకుపోయిన గుర్రపు డెక్క, తూటుకాడలను తొలిగించాలని, కాల్వలలో పూడిక తీయించి నీటి పారుదలకు అవకాశం కల్పించాలని సమావేశం డిమాండ్ చేసింది.

## పోరాటాల ద్వారానే రైతాంగ సమస్యల పరిష్కారం

- రైతు సంఘం పల్నాడు జిల్లా కార్యదర్శి ఏపూరి గోపాలరావు

**నరసరావుపేట,జూన్26(తీన్మార్ న్యూస్) :**

పోరాటాల ద్వారానే రైతాంగం ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి మార్గం దొరుకుతుందని రైతు సంఘం పల్నాడు జిల్లా కార్యదర్శి ఏపూరి గోపాలరావు అన్నారు. ఈ నెల 30న విజయవాడలో రైతు సంఘం ఆధ్వ ర్యంలో నిర్వహించే మహాధర్నాలో రైతులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపు నిచ్చారుఈ మేరకు మహా ధర్నా వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా గోపాలరావు మాట్లాడుతూ రైతాంగ సమస్యల పరిష్కారం కోరుతూ రైతాంగం ఎదుర్కొంటున్న సమస్యలపై కేంద్ర,రాష్ట్ర ప్రభు త్వాలు నిర్లక్ష్యం వహిస్తున్నాయని, రైతు సంక్షేమాన్ని గాలికి వదిలేశాయని విమర్శించారు. రైతులకు కావాల్సిన విత్తనం దగ్గర నుండి విక్రయం వరకు తమదే బాధ్యత అంటున్న రైతు భరోసా కేంద్రాలు అలంకారప్రాయంగా ఉన్నా యన్నారు. అనేక ప్రాంతాల్లో ఇప్పటికే తొలకరి వర్షాలు కురిసినప్పటికీ విత్తనాలు,ఎరువులు రైతు భరోసా కేంద్రాల్లో అందుబాటులో లేవని విమర్శించారు. పల్నాడు జిల్లాలో గత మూడేళ్లుగా వరుసగా నకిలీ విత్తనాలతో రైతు నష్ట పోయిన దాఖలాలను దృష్టిలో పెట్టుకుని వ్యవసాయ శాఖా ధికారులు మొక్కుబడి తనిఖీలతో సరి పెట్టకుండా క్షేత్ర స్థాయిలో తనిఖీలు చేయాలన్నారు.

# కెసిఆర్‌తో పెట్టుకున్న వారెవరూ బాగుపడలేదు
















- అభివృద్ధిని చూసి ఓర్వేకపోతున్నారని ఎద్దేవా
- నడ్డా విమర్శలపై మండిపడ్డ మంత్రి కెటిఆర్
- ఉప్పల్ స్కైవాక్‌ను ప్రారంభించిన మంత్రి

**హైదరాబాద్,జూన్26(తీన్మార్ న్యూస్) :**

కెసిఆర్‌తో పెట్టుకున్న ఏ నాయకుడు బాగుపడిన దాఖలాలు లేవని బిజెపి జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డాకు మంత్రి కెటిఆర్ పరోక్షంగా హెచ్చరిక చేశారు. తెలంగాణ పర్యటనలో చేసిన వ్యాఖ్యలపై మంత్రి కేటీఆర్ తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. నాగర్ కర్నూల్ సభలో పాల్గొనేందుకు వచ్చిన నడ్డా ఆ సందర్భంగా ఇష్టారీతిన మాట్లాడారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కేసీఆర్ జైల్లో పెడతామని, ధరణి వ్యవస్థను తీసేస్తామని చెప్పారని కేటీఆర్ గుర్తు చేశారు. గత కొన్నేళ్లలో కేసీఆర్‌తో పెట్టుకున్న ఏ నాయకుడు బాగుపడినట్లు లేదని తేల్చి చెప్పారు. సోమవారం ఉప్పల్ కూడలిలో నిర్మించిన స్కై వాక్‌ను మంత్రి కేటీఆర్ ప్రారంభించారు. సీఎం కేసీఆర్‌పై చేసిన వ్యాఖ్యలపై కేటీఆర్ తీవ్రంగా స్పందించారు. గతంలో కరెంట్ ఉంటే వార్తలాగా ఉండేదని, ఇప్పుడు కరెంట్ పోతే వార్త లాగా ఉందన్నారు. విపక్షాలు అభివృద్ధి చూసి ఓర్వలేకపోతున్నాయని, బిజెపి జాతీయ అధ్యక్షుడు జెపి నడ్డా అడ్డమైన మాటలు మాట్లాడి వెళ్లారని, సిఎం కెసిఆర్‌ను తిట్టి పైశాచికానందం పొందుతున్నారని కెటిఆర్ దుయ్యబట్టారు. ఉప్పల్ ఫ్లై ఓవర్ ఎందుకు కట్టలేదో కేంద్రమంత్రి కిషన్ రెడ్డి చెప్పాలని నిలదీశారు. అవినీతి గురించి టిపిసిసి ప్రెసిడెంట్ రేవంత్ రెడ్డి మాట్లాడితే చంపి సంతాపం తెలిపినట్లుగా ఉందని కెటిఆర్ ఎద్దేవా చేశారు. ప్రగతి రథచక్రాలు ఆగొద్దంటే మళ్లీ బిఆర్ఎస్ రావాలని



పిలుపునిచ్చారు. స్వీయ రాజకీయ అస్థిత్వమే శ్రీరామ రక్ష అని చెప్పారు. ఉప్పల్ స్కైవాక్ ను ప్రారంభించిన అనంతరం మంత్రి కేటీఆర్ మాట్లాడుతూ.. కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ అందిస్తున్నందుకు కేసీఆర్ ను జైలులో పెట్టాలా అని ప్రశ్నించారు. కేసీఆర్ కిట్లు, రెండు పడక గదుల ఇల్లు ఇస్తున్నందుకా? అని నిలదీశారు. జేపీ నడ్డా ఈ మాటలు మాట్లాడడానికి ఓ హద్దు అదుపూ అనేది ఉండాలని అన్నారు. గత కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో కరెంట్ కష్టాలు ఉన్నాయని గుర్తు చేశారు. ప్రస్తుతం తెలంగాణలో 24 గంటల విద్యుత్ సరఫరా చేస్తున్నా మని చెప్పారు. ఎండా కాలంలో నీటి సమస్య లేకుండా ఇబ్బందులను సీఎం కేసీఆర్ పరిష్కరించారని అన్నారు. నారపల్లి నుంచి ఉప్పల్ వరకు రహదారి నిర్మాణం పూర్తయితే ట్రాఫిక్ సమస్యలు తీరతాయని చెప్పారు. కేంద్ర ప్రభుత్వ నిర్లక్ష్యం వల్లే నాలుగేళ్ల నుంచి రహదారుల నిర్మాణం ఇంకా పూర్తి కాలేదని ఆరోపించారు. అవినీతి గురించి టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి మాట్లాడితే పులి శాకాహారం గురించి మాట్లాడినట్లేనని కేటీఆర్ ఎద్దేవా చేశారు. ఒక హంతకుడే తాను చేసిన హత్యకు సంతాపం తెలిపినట్లు ఉంటుందని వ్యాఖ్యానించారు. రూ.50 లక్షల నోట్ల కట్టలతో దొరికి జైలుకెళ్లొచ్చిన వ్యక్తి చెప్పే నీతి ముచ్చట్లను మనం వినాలా? అని నిలదీశారు. కాంగ్రెస్ నేతలు ఇప్పుడు మొసలి కన్నీరు కారుస్తున్నారని మండిపడ్డారు. ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటులో జాప్యంతో ఎంతో మంది ఉద్యమకారులు చనిపోయారని, దానికసోనియాగాంధీ కారణం కాదా? అని ప్రశ్నించారు. 9 ఏళ్లలో ఒక్కో పని చేసుకుంటూ హైదరాబాద్, తెలంగాణను అభివృద్ధి చేసుకుంటున్నామని.. పేదలను కడుపులో పెట్టుకుని చూసుకుంటున్నామని చెప్పారు. ఈ విషయాలను ప్రజలంతా గమనించాలని కేటీఆర్ కోరారు. ప్పల్ కూడలిలో రద్దీ ఎక్కువైనందున రోడ్లు దాటేందుకు ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. అందుకే పాదచారులు ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కోకుండా రోడ్డు దాటేందుకు ఉప్పల్ చౌరస్తాలో రూ.36.50 కోట్ల ఖర్చుతో స్కైవాక్ నిర్మించారు. ఈ స్కైవాక్ ను ఐటీ, మున్సిపల్ శాఖ మంత్రి కేటీఆర్ సోమవారం (జూన్ 26) ప్రారంభించారు. ప్రయాణికులు రామంతాపూర్ నుంచి ఉప్పల్ వైపు.. ఉప్పల్ వైపు నుంచి రామంతాపూర్ వైపు.. నాగోల్ వైపు నుంచి హబ్సీగూడ వైపు.. హబ్సీగూడ వైపు నుంచి నాగోల్ వైపు పాదచారులు స్కైవాక్ ద్వారా భద్రంగా రోడ్డు దాటొచ్చేలా నిర్మించారు. ఈ కార్యక్రమంలో మంత్రి మల్లారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రంలో 3.5 కోట్ల మెట్రిక్ టన్నుల ధాన్యం ఉత్పత్తి

- కాళేశ్వరం ప్రాజెక్టుతో లక్షల ఎకరాలకు సాగునీరు
- లూలూ గ్రూప్ కార్యకలపాలను ప్రారంభించిన కెటిఆర్

**హైదరాబాద్,జూన్26(తీన్మార్ న్యూస్) :**

రాష్ట్రం ఏర్పడిన తర్వాత తలసరి ఆదాయం రెట్టింపయిందని మంత్రి కేటీఆర్ అన్నారు. రాష్ట్రంలో 3.5 కోట్ల మెట్రిక్ టన్నుల ధాన్యం ఉత్పత్తి అవుతున్నదని చెప్పారు. వరిసాగులో దేశంలోనే తెలంగాణ అగ్రస్థానంలో ఉందన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టుతో లక్షల ఎకరాలకు సాగునీరు ఇస్తున్నామని వెల్లడించారు. హైదరాబాద్ బేగంపేటలోని ఐటీసీ కాకతీయ హోటల్‌లో మంత్రి కేటీఆర్ సమక్షంలో లూలూ గ్రూప్ రాష్ట్రంలో కార్యకలాపాలు ప్రారంభించింది. ఈ సందర్భంగా మంత్రి కేటీఆర్ మాట్లాడుతూ.. రాష్ట్రంలో లూలూ సంస్థ పెట్టుబడులతో టూరిజం పెరుగుతుందని భావిస్తున్నా మన్నారు. తెలంగాణలో పండే పత్తి దేశంలోనే అత్యున్నతమైనదని చెప్పారు. చేపల ఉత్పత్తిలోనూ తెలంగాణ అగ్రస్థానంలో ఉందని మంత్రి కేటీఆర్ అన్నారు. దేశంలో అతిపెద్ద ఆక్వా హబ్ సిద్ధమవు తున్నదని తెలిపారు. సీఎం కేసీఆర్ నాయకత్వంలో తెలంగాణ అభివృద్ధిలో దూసుకుపోతున్నదని వెల్లడించారు. రూ.300 కోట్లతో మెగా డెయిరీ ఎ÷-లాంట్ ఏర్పాటుచేస్తున్నామన్నారు. ఐదేండ్లలో 20 లక్షల ఎకరాల్లో ఆయిల్ పామ్ సాగు లక్ష్యంగా పెట్టుకున్నామని చెప్పారు. 10 వేల ఎకరాల్లో ఫుడ్ ప్రాసెసింగ్ జోన్లు ఏర్పాటు చేస్తున్నామని వెల్లడించారు. తెలంగాణ ఆచరిస్తున్నది.. దేశం అనుసరిస్తున్నదని వెల్లడించారు. తెలంగాణలో రూ.3500 కోట్ల పెట్టుబడులు పెడుతున్నట్లు లూలూ గ్రూప్ చైర్మన్ యూసుఫ్ అలీ చెప్పారు. ఫుడ్‌ప్రాసెసింగ్ అండ్ ఎక్స్‌పోర్ట్ కేంద్రాన్ని ఏర్పాటుచేయబోతున్నామని వెల్లడించారు. రూ.3 వేలకోట్ల పెట్టుబడితో హైదరాబాద్‌లో షాపింగ్‌మాల్ ఏర్పాటుచేస్తామన్నారు. ఇప్పటికే లూలూ మాల్‌కు సంబంధించి 80 శాతం పనులు పూర్తయ్యాయన్నారు. ఆగస్టు లేదా సెప్టెంబర్‌లో షాపింగ్ ప్రారంభిస్తామని చెప్పారు.







# ప్రభాస్ సినిమాలో స్టార్ నటులు

**అమితాబ్‌తో పాటు కమలహాసన్**

కమలహాసన్ ఎలాంటి పాత్రను అయినా సరే తనదైన శైలిలో ప్రజెంట్ చేయగల అద్భుతమైన నటుడు అని అందరికీ తెలిసిందే. చాలా సినిమాల్లో కేవలం పాజిటివ్ రోల్స్ మాత్రమే కాకుండా పవర్‌ఫుల్ నెగటివ్ రోల్స్ కూడా చేసిన సందర్భాలు ఉన్నాయి. అయితే ఎక్కువగా అయితే తన సినిమాల్లోనే కమల్ హాసన్ హీరోగా చేస్తూనే మరోవైపు విలన్ పాత్రలు కూడా చేశాడు. దశావతారం అందుకు ప్రధాన ఉదాహరణ అని చెప్ప వచ్చు. ఇంకా ఆ తరహాలో నెగిటివ్ షేడ్స్ లో చేసిన పాత్రలో అయితే చాలానే ఉన్నాయి. అంతే కాకుండా భారతీయుడు లాంటి సినిమాల్లో మంచి కోసం ఆయన కన్న కొడుకుని చంపిన ఒక పాత్రలో ఊహించని షేడ్ చూపించాడు. ఏదేమైనా కూడా కమల్ హాసన్ అన్ని పాత్రలకు న్యాయం చేయగలడు అని దానికి తగ్గ ఎమోషన్ కూడా పండించగలరు అని నిరూపించాడు. అయితే ఇప్పుడు ప్రాజెక్ట్ ఐ సినిమా విషయానికి వస్తే అందులో ఒక పవర్ఫుల్ పాత్రలోనే కనిపించబోతున్నాను అని అర్థమవుతుంది. కమల్ హాసన్ తీసుకున్నారు అంటే అందులో నటనకు ప్రాధాన్యత ఉండటమే కాకుండా కథలో కూడా చాలా కీలకంగా ఉండే పాత్ర అని చెప్పవచ్చు. ఇక దర్శకుడు నాగ్ అశ్విన్ ఈ కథలో కమల్ హాసన్ ను ఎలా చూపిస్తారు అనే విషయంలో ఇప్పుడు సర్వత్ర ఆసక్తి నెలకొంది. అయితే ఎప్పటిలానే ఈ పాత్ర పై కూడా సోషల్ మీడియాలో వివిధ రకాల గాసిప్స్ అయితే పుట్టుకొస్తున్నాయి. అమితాబచ్చన్ కూడా ఇందులో ప్రభాస్ కు ఒక మెంటర్ పాత్రలో చాలా పాజిటివ్ పాత్రలోనే కనిపించబోతున్నాడు. అయితే కథ ప్రకారం మొదట స్క్రీన్ ప్లే అమితాబ్ బచ్చన్ కమల్ హాసన్ తోనే కొనసాగుతుందట. ఒక అద్భుతమైన ఆవిష్కరణ జరిగినప్పుడు దాన్ని స్వార్థపూరితంగా ఉపయోగించే ప్రయత్నాలలో కమల్ హాసన్ ఉండగా..కుదరదు అని అమితాబచ్చన్ దాన్ని మంచి కోసం ఉపయోగించాలి అని ఆలోచనతో ఉంటారట. అయితే కమల్ హాసన్ చివరికి అద్భుతమైన టెక్నాలజీతో కూడిన ఆవిష్కరణను తన చేతుల్లోకి తీసుకొని దండయాత్ర స్టార్ట్ చేస్తాడట. ఇక అతనిని ఎదుర్కొనే ఆయుధంగా అమితాబ్ బచ్చన్ ప్రభాస్ ను రంగంలోకి దింపుతాడని ఒక టాక్ వస్తోంది. ఇక అతనికి మరో ఆయుధంగా దీపికా పదుకొనే కూడా ఉంటుందట. ఈ తరహాలో అయితే ప్రస్తుతం సోషల్ మీడియాలో కొన్ని గాసిప్స్ వైరల్ అవుతున్నాయి. మరి ఇది ఎంతవరకు నిజం అనేది సినిమా అప్డేట్స్ వచ్చేవరకు తెలియదు. కానీ కమల్ హాసన్ పాత్ర మాత్రం హై వోల్టేజ్ డోస్ తో ఉంటుంది అని తెలుస్తోంది. ఇక సినిమాను వచ్చే ఏడాది సంక్రాంతికి విడుదల చేయాలని అనుకున్న విషయం తెలిసిందే. ఒకవేళ అప్పుడు ఆలస్యం అయితే  2024 సమ్మర్లో రిలీజ్ చేయవచ్చు.

## దేవర సినిమాలో ఫైట్ సీన్లపై ప్రత్యేక దృష్టి




కొరటాల సినిమాల్లో యాక్షన్ సన్నివేశాలు సైతం  క్లాసిక్ గా ఉంటాయి. అతని స్టోరీలు ఎంత క్లాస్ గా ఉంటాయో! హీరోల్ని ఎంత క్లాస్ గా ప్రజెంట్ చేస్తాడో?  యాక్షన్ సన్నివేశాల్ని కూడా అంతే క్లాస్ గా..క్లాసిక్ గా చూపించడం ఆయన ప్రత్యేకత. అతని యాక్షన్ శైలిలో ఓ ఇంటెన్స్ ఉంటుంది. స్టోరీని ఎక్కడా డీవియేట్ చేయకుండా! స్టోరీతో పాటే పైట్లు డిజైన్ చేయడం ఆయన ప్రత్యేకత. ఆయన శైలికి తగ్గ స్టంట్ మాస్టర్లని ఎంపిక చేసుకుని సినిమాని తనదైన మార్క్ లో చూపిస్తాడు. 'మిర్చి' నుంచి 'భరత్ అనే నేను' వరకూ కొరటాల సినిమాల్లో ÷ట్లు ఎంత ఇన్నోవేటివ్ ..క్లాస్ గా ఉంటాయో  తెలిసిందే. 'జనతా గ్యారేజ్' లో యంగ్ టైగర్ ఎన్టీఆర్ యాక్షన్ సన్నివేశాలు ఎంత ఇంటెన్స్ గా ఉంటాయో చూసాం. ఎన్టీఆర్ మాస్ ఇమేజ్ కి ఆ రెట్లు మరింత వన్నె తీసుకొచ్చాయి. తాజాగా ఈ కాంబోలో 'దేవర' అనే మాస్ చిత్రం తెరకెక్కుతోన్న సంగతి తెలిసిందే. ఇప్పటికే రిలీజ్ అయిన తారక్ ఫస్ట్ లుక్ పోస్టర్ లో మాస్ యాంగిల్ ఆకట్టుకుంటుంది. ఇందులో తారక్ జాలరి యువకుడి పాత్ర పోషిస్తున్నారు. ఆ పోస్టర్ లోనే కొరటాల మాసిజాన్ని ఓ రేంజ్ లో హీరోలో  డిజైన్ చేసి వదిలాడు. ఇక ఈ సినిమాలో ఓ వాటర్ యాక్షన్ సీన్ ఉందని ..అది హైలైట్ అవుతుందని రెండు..మూడు నెలలుగా వినిపిస్తుంది. తాజాగా ఆ యాక్షన్ సన్నివేశాన్ని పూర్తిచేసారు. అయితే ఇది వాటర్ లో యాక్షన్ సీక్వెన్స్ అనడం తప్పు! ఆ్గ ÷ట్ ఏ రేంజ్ లో ఉంటుందన్నది ఇంతవరకూ బయటకు రాలేదు. తాజాగా ఈ్గ ÷ట్ కి సంబంధించి ఓ ఇంట్రెస్టింగ్ లీక్ అందింది. ఇది సముద్రంలో యాక్షన్ సన్నివేశం అని తెలుస్తుంది. జాలరి పాత్ర కావడంతో ఈ్గ ÷ట్ పూర్తిగా సముద్రంలో జరిగే యాక్షన్ సన్నివేశం అట. ఈ్గ ÷ట్ ని చాలా ప్రత్యేకంగా డిజైన్ చేసినట్లు తెలుస్తోంది. ఇదొక బ్లూ మ్యాట్ సీన్. అచ్చంగా సముద్రాన్ని తలపిస్తుంది. అందుకు అధునాతన సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించుకుని సముద్రమే కళ్ల ముందు ఉండేలా!  ఓ వండర్ క్రియేట్ చేస్తారు. 'ఘాజీ'లో ఇలాంటి టెక్నాలజీ వినియోగించే సినిమా షూటింగ్ అంతా చేసారు. ఇప్పుడు దేవర లో యాక్షన్ సన్నివేశం కోసం అలాంటి అట్మాస్మియర్ క్రియేట్ చేసారు. ఈ్గ ÷ట్ భారీ ఎత్తున చేసినట్లు తెలుస్తుంది. ఈ సీన్ కోసం వందల మంద్గి ÷టైర్లని దించినట్లు సమాచారం. కొరటాల మార్క్ లో ఫైట్ హైలైట్ అవుతుందని  సమాచారం. ఆ ఫైట్ కి ముందు ఫైటర్లు..ఎన్టీఆర్ మధ్య వచ్చే డైలాగులు పవర్ ఫుల్ గా ఉంటాయని..ముఖ్యంగా తారక్  జాలరి యాస్ మాస్ కి పీక్స్ లో కనెక్ట్ అవుతుందని అంటున్నారు. సినిమా మొత్తానికి ఈ ఫైట్ హైలైట్ గా ఉంటుందని..ఇది ఇంటర్వెల్ బ్యాంగ్ సీన్ అని వినిపిస్తుంది.

## డిఫరెంట్‌గా... శ్రీసింహా భాగ్ సాలే




డిఫరెంట్ సినిమాలతో ప్రేక్షకులను ఆకట్టుకోవడంలో ముందు ఉన్న యువ హీరోల్లో శ్రీ సింహ కూడా ఒకరు. గతంలో మత్తు వదలరా, తెల్లారితే గురువారం, దొంగలున్నారు జాగ్రత్త వంటి సినిమాలతో ఆకట్టుకున్నాడు. తాజాగా ఆయన భాగ్ సాలే సినిమాతో ప్రేక్షకులను అలరించడానికి రెడీ అయ్యాడు. ఫుల్ కామెడీ చిత్రంగా ఈ సినిమా తెరకెక్కిస్తున్నట్లు తెలుస్తోంది. ఈ మూవీకి ప్రణీత్ బ్రహ్మాండపల్లి దర్శకత్వం వహిస్తున్నారు. ఇటీవల ఈ టీజర్ ని డిజే టిల్లు హీరో సిద్దూ జొన్నలగడ్డ వాయిస్ ఓవర్ తో రిలీజ్ చేశారు. ఆయన సినిమా బ్యాగ్రౌండ్ కథను వినిపించారు. ఒక ఉంగరం చుట్టూ ఈ స్టోరీ తిరుగుతుంది అనే విషయం టీజర్ చూసినప్పుడే అర్థమైంది.కథ ఎక్కడ మొదలైంది అనే విషయాన్ని టీజర్ లో చూపించగా,అసలు కథను ట్రైలర్ లో చూపించారు. ఆ ఉంగరం సాధించడానికి ఎవరు ఏం చేశారు అనే విషయాన్ని ఆసక్తిగా చూపించారు. ట్రైలర్ విషయానికి వస్తే హీరో ఓ చిన్న ఫుడ్ బిజినెస్ నిర్వహిస్తూ ఉంటాడు. అయితే, హీరోయిన్ కి మాత్రం చాలా పెద్ద బిజినెస్ మ్యాన్ అని చెబుతూ ఉంటాడు. డైలాగ్స్ చాలా  ఫన్నీగా ఉన్నాయి. ఉంగరం కోసం అటువైపు హీరో, హీరోయిన్లతో పాటు, విలన్ గ్యాంగ్ కూడా ప్రయత్నిస్తోంది. చివరకు ఎవరకు దక్కిందో తెలియాలంటే సినిమా చూడాల్సిందే. ఇప్పటి వరకు శ్రీసింహ డిఫరెంట్ జోనర్స్ ప్రయత్నించాడు. కానీ, మంచి హిట్ ఒక్కటి కూడా పడలేదు. దీంతో, ఆశలన్నీ ఈ సినిమాపైనే పెట్టుకున్నాడు. అయితే, ఈ జోనర్ మూవీ కూడా గతంలో కొందరు ప్రయత్నించారు. మరి ఈ జోనర్ శ్రీసింహకు ఎంత వరకు ఉపయోగపడుతుందో తెలియాలంటే, మూవీ విడుదలయ్యే వరకు ఆగాల్సిందే. కాగా ఈ సినిమాలో శ్రీ సింహతో పాటు నేహా సోలంకీ, రాజీవ్ కనకాల, వైవా హర్ష, సత్య, సుదర్శన్, వర్షిణి తదితరులు నటించారు. ఈ సినిమాకు సంగీతం కాల భైరవ అందిస్తుండగా, ఎడిటింగ్ కార్తీక ఆర్ శ్రీనివాస్, సినిమాటోగ్రఫీ రమేష్ కుషేందర్ చేస్తున్నారు. ఇటీవలే చిత్రీకరణ పూర్తి చేసుకున్న ఈ చిత్రం... ప్రస్తుతం పోస్ట్ ప్రొడక్షన్ పనులను వేగంగా జరుపుకుంటోంది. ఇక సినిమాను జూలై 7న విడుదల చేయబోతున్నారు.

PRINTED BY **S.S PRINTING PRESS,** PUBLISHED BY **REDDY SHEKAR** ON BEHALF OF **S.S PRINTING PRESS** OWNED BY MD.ALI, PRINTED AT **S.S PRINTING PRESS** H. No 7-127, MAIN ROAD MULUGU, OPP: RTC BUS STAND, MULUGU MANDAL, MULUGU DISTRICT, PUBLISHED AT H. No 3-184 VENKATAPUR, VENKATAPUR MANDAL, MULUGU District, 506352,TELANGANA. EDITOR **REDDY SHEKAR**, TITLE CODE : **TELTEL 02048**, Ph No. 9966847463. EMAIL : TEENMAARDESK@GMAIL.COM